50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18 | విడిప్రతి 50 పైసలు | శుక్రవారం 19-9-1980

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 38

B. A./B. Com.,
(Final)
1. SSC Pass అయినవారు B.A./ B. Com.,కు అర్హులు.
2. ఏ విద్యార్హత లేకున్న B. A.,/ B Com., ఎంట్రన్స్‌కు అర్హులు.
3. 8th Class Pass అయినవారు Senior Interకు అర్హులు.
వివరములకు మీ అడ్రసుకలిగిన కవరుకు 15 పై. స్టాంపులు అతికించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములు కాపీ లు తీసియివ్వబడును.

# అంజయ్య కాకపోతే శివశంకరేనా?

## ఇందిరాగాంధీ నిర్ణయపాటవాన్ని కోల్పోయిందా?

నాయకత్వ సమస్య పరిష్కారముకాని వచ్చి మరొకసారి అర్ధంతరిగింది. 1 శేది చెన్నారెడ్డిగారు రాజీనామా పత్రం సమర్పించనున్న సమయంలో వెనక్కిపోయింది. ఇప్పుడు కొత్తనాయకుడుగా అంజయ్య నిర్ణయమై పత్రికల్లో, రేడియోలో కూడా వార్తలు వచ్చినతర్వాత అర్ధంతరిగింది. ఈ విచిత్ర పరిణామానికి కారణమేమి? మరికొన్నిరోజులు చెన్నారెడ్డికి ముఖ్యమంత్రిత్వయోగం వున్నందువల్లనా? ప్రధాని ఇందిరాగాంధీ నిర్ణయపాటవాన్ని కోల్పోయినందువల్లనా? కారణం ఏదైనాకావచ్చుగాక, ఈ అనిర్ణయ వ్యవహారంలో ఇందిరాకాంగ్రెస్ పక్షాల పాలైపోయింది.

నాయకుడుగా అంజయ్యను నిర్ణయించిన తర్వాత ఇందిరాగాంధీ మళ్ళీ ఎందుకు మనసు మార్చుకోవలసివచ్చింది? ఆమెకు విసుగుపుట్టింది. నిర్ణయాన్ని మార్చేంచిన పరిస్థితులేవి? దీనికి స్పష్టంగా సమాధానం తెలియడంలేదు. అంజయ్యపేరును ఇతరులు వ్యతిరేకించడమే కారణమా? నాయకత్వానికి అనేకమంది పోటీపడడం కారణమా? అదికూడా తెలియడంలేదు. అందరికి ఆమోదయోగ్యమైన అభ్యర్థి అంజయ్య అన్నారు. అదీ సరికాదు; అందరికి ఆమోదయోగ్యమై వుంటే, జరిగిన నిర్ణయం మారవలసిన అవసరంలేదు.

అందువల్ల ఏదో బలమైన శక్తే, ఇందిరాగాంధీమీద పలుకుబడి గలిగిన వ్యక్తే అంజయ్యకు విముఖతను వ్యక్తంచేసి వుంటాడని పూహించవచ్చునేమోననిపిస్తుంది. ఆ వ్యక్తి పి. వి. గా వుంటాడా?

-కొరవ 7 వ పేజీలో

### అంజయ్‌గాంధీ

కాబోయే - లేదా కాబోయిన ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య సంజయ్‌గాంధీకి అత్యంత విశ్వాసపాత్రుడు. నమ్మినబంటు అన్నా తప్పుకాదు. సంజయ్‌గాంధీ బ్రతికే వుంటే, ఈ పాటికెప్పుడో అంజయ్య ముఖ్యమంత్రి అయి వుండేవాడు.

అందుకే అంటున్నాము అంజయ్యను- అంజయ్యకాదు, 'అంజయ్‌గాంధీ' అని!

విచ్చేయండి! మా ఆతిథ్యం స్వీకరించండి!




నెల్లూరు ట్రంకురోడ్డులో అన్ని ఆఫీసులకు వ్యాపార కూడలికి సమీపంలో అన్ని విధములా అందరికీ అందుబాటులోనున్న సురక్షితమైన ఏకైక ఏ. సి. డీలక్స్ వసతి గృహం

అశోకా హోటల్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

పెండ్లిండ్లకు, మీటింగులకు, కాన్ఫరెన్స్‌లకు సకల సదుపాయములున్న విశాలమైన కాన్ఫరెన్స్ హాలు మా ప్రత్యేకత.

# తిక్కన తిరునాళ్ళు తిరునాళ్ళే అనిపించింది!

అజనమంకోహం చూస్తుంటే అవి తిరునాళ్ళే ననిపించాయి. పొయింకాలం ఆరు, ఆరున్నరకే టౌను హాలు కిటకిటలాడి పోయేది; రాత్రి పొద్దుపోయి పొమ్మన్నా రయినా ఏక్కడా కదిలేవారు కారు. అదేమి ఆకర్షణోగానీ, ఈ తిరునాళ్ళకు ప్రేక్షకులు 'తిరునాళ్ళవళ్ళి'గానే వచ్చారు. పౌర స్వాగత సభలో - నినీవానవలు గుంశించని సారా సారస్వత సభలు - ఆ నాడు ఎప్పుడూవున్నట్టే సాధారణంగా టౌనుహాల్లో మొదటి మూడువరుసలు నిండే వరకే పట్టపట్లుండేవి. మరి తిక్కన తిరునాళ్ళకుమాత్రం యింత విపరీతంగా, యింత పెంకెత్తిగా జనం రావడంలోని రహస్యమేమిటి?

పలానా అని నిర్ధారించి చెప్పలేముగానీ ప్రచారం ఒకకారణంకావచ్చు. మరొక కారణం 'తిరునాళ్ళ'నేసరికి ఏదోకొత్తదనం ఆకర్షణకావచ్చు. పిటప్సి టీ మించిన కారణం - మరిపూడు కోదండరామిరెడ్డి గారు. వక్తసంపాదించడం పద్ధతిలో (టౌను హాలు వరండాలో తిక్కన ఆలయం కూడా) జరిగిన ఈ తిరునాళ్ళు సంప్రదాయబద్ధంగా జరిగిన సారస్వతాభిమానులను విశేషంగా ఆకర్షించింది. అంతేకాదు; ఈ ఏడురోజులసభల్లో తిక్కన కవితా 'వైశ వాస్వ' గూర్చిన ప్రసంగాలన్నీ సంప్రదాయ దోరణిలో సాగడంవల్ల ప్రేక్షకుల్ని బాగా తృప్తిపరచినట్లుకూడా వున్నాయి.

> నెల్లూరులో
> ఏడు రోజుల
> సాహిత్య వేడుక

ఇక సభావిశేషాలలోకిపోతే, రెండవ రోజు సభలో శ్రీకాకుళం జాయింట్ కలెక్టరు శ్రీ కె. వెంకటశివయ్య ప్రసంగంలో గుప్పించిన పద్యమే ఎక్కువై, సాహిత్యోపన్యాసం కేవలం వినసొంపుగా పద్యాలు'పాడితే' చాలనుకునే వాళ్ళకూడా విసుగు కలిగించాయి. ద్రౌపది అద్భుతమైన తెలుగు ఆడపడుచుగా తిక్కన రూపుదిద్దారని; అకోపలికి తగిన అత్తగా కుంతీదేవిని రూపొందించారని, అత్తా కోడళ్ళు కోరుకున్న విధంగానే మహాభారతయుద్ధం జరిగిందని ఆయనన్నారు. సభకు శ్రీ స్వయంపాకుల వెంకటరమణ శర్మ అధ్యక్షించారు; శ్రీ జొన్నావుల కామేశ్వరరావు తిక్కన పద్యాలు చదివారు.

10 తేది సభకు అధ్యక్షించిన శ్రీ దుగ్గిరెడ్డి వెంకటరమణయ్య Immortal man is God and mortal God is man అన్న షెల్లీవాక్యాన్ననుసరించి తిక్కన 'మాయామనుజుడు' కొ బట్టి దేవుడు అనిశేష్పెప్పారు. విజయవాడ సిద్ధార్థ కాలేజి తెలుగుశాఖాధ్యక్షుడు శ్రీ నాగెళ్ళ గురుప్రసాదరావు తిక్కన సృష్టిని గూర్చి అనర్గళంగా ప్రసంగించారు. "తిక్కన గొప్పదనం నా వ్యక్తత్వ తర్పీదుం. ఆయనకున్న అపారమైన ఆంధ్రాభిమానం మరేసాటిన కవికి

—కొరవ 11వ పేజీలో

# అరవయ్యేళ్ళనాటి ఆంధ్ర విద్యార్థి సభ-నెరవేరని తీర్మానాలు!

నెల్లూర్లో ఆంధ్ర విద్యార్థిసభ! ఈ నెల్లూర్లో, అల్పో, అల్పల్పో' ఎప్పుడేర్ప డిందో ఎరాగేస్పరి రోగాని, పెన్నదాటి పెరుమాళ్ళ శ్రీ సన్నిధికి వచ్చింది. బాగుంటిగాని, అవి చేసిందల్లా తీర్మానాలే. మాటలే! ఇవన్నీ నెరవేరేనా, అసలు అల్ప బ్రహ్మచారిత్వం లక్ష్యమయ్యేమాట నిజమైతే, మరి నిజంకానిదేమిటి? బనా, ఆశయాలు ప్రశంసాపాత్రాలే. వాటిని ఆచరించడమే అసాధ్యం. వ్యక్తినైతే సంస్కరించవచ్చు. ఒక మహోద్యమానికి ఉన్నట్టుండి హృదయసంస్కారం కలిగించడం, మంత్రాలకు చింతకాయలు రాల్పించడమే.

1919... మేమాసం మూడోవారం... విద్యార్థిసంఘ సమావేశం... తీర్మానాలు:

1. విద్యార్థికి దేహదార్ఢ్యమును చిత్తశుద్ధియును పరిశుభ్రతయు ఆవశ్యకములు గావున వట్టివానికి కారణమగు బ్రహ్మచర్యాశ్రమపుముఖ్యవిధులనువిద్యార్థులెల్లరు అభ్యసింపవలయును.

2. పాఠశాలలయందు —స్వభాషయం దభిమానముంచి ఆంధ్రభాషయందలి ప్రాచీనోద్గ్రంథముల నెన్నగ చదివి, స్వభాషయందు రచనాసామర్థ్యమును వక్తృత్వమును సంపాదింపవలెను.

3. సంఘసేవాతత్పరులై దేశసేవ చేయుటకును పౌరధర్మములను నిర్వర్తించుటకును వలయు గుణసంపత్తి గాల ఛలోద్యమము వలన సిద్ధించును గనుక దానిలో చేరవలెను.

4. అనావశ్యకముగు దేశీయ వ్యాయామములు క్రీడలు..

5. దేశచరిత్రజ్ఞానము... హిందూదేశ చరిత్ర స్కూలు ఫైనలు సర్టిఫికెట్ పరీక్షకు వరనీయవిషయముగా ఏ గ్రూపులో చేర్చవలెననియు ఇంటర్మీడియెట్ చదువు వారికి దేశచరిత్ర చదువుటకు అవకాశము కలగజేయవలెను.

6. మన శాస్త్రములను ప్రస్తావనమును అనుసరించి సీతమతరోధ చేయుటకై

> పెన్నఅలలు
> ★
> కె. వి. రమణారెడ్డి

కాన్షస్ప్ క్లాజు లోనై బట్టి బోధ చేయించుటకు పాఠశాలాధికారులు తగు ఏర్పాటు చేయవలెను.

7. చుట్ట, బీడీలు, కాఫీ, సోడా, త్రాగుడు వగైరా దురభ్యాసములను మాని వేయవలెను.

8. మన దేశీయ వస్తువులనే వారు కొనుట విధాయకము."

శేష! శహబాస్! ఈ 'సూక్తిముక్తావళి' గాంధీజనికూడా ఆపివించదు. తిలక్ ఇంకా సజీవుడే. హైందవ పునరుద్ధరణోద్యమ ప్రభావం 1919 నాటికే బలీయంగానే వుంది. హిందూమహాసభ తలెత్తి ఐదే

-కొరవ 8 వ పేజీలో






ఎగ్రోమిన్ పంటదిగుబడిని ఆదా అయిన తీరులో 20% గానీ అంతకు మించిగానీ పెంపొందిస్తుంది. దీనిలోని ఛిలేటెడ్ పైరు మొక్కల పోషకాహారమే అందుకు కారణం.

ఎగ్రోమిన్ ఆకులపై స్ప్రే చేసేందుకు అనువైన భారతదేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరు మొక్కల పోషకాహారం. ఇది పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది. దీనిలోగల శక్తివంతమైన పదార్థంవలన ఇది మొక్కలచే బాగా గ్రహించబడుతుంది. ఎగ్రోమిన్ నీటిలో కలిపినట్లైతే ఇతర ఎగ్రో కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.

ఎగ్రోమిన్ ఛిలేటెడ్. ఛిలేషన్‌వలన పోషకాహారాలు మొక్కలచే నిలకడగా, పూర్తిగా గ్రహించబడతాయి. మేలైన దిగుబడికి దోహదం అవుతుంది.




ఇదిగో నిదర్శనం:
"ప్రత్తి పంట ఎగ్రోమిన్‌వలన 20% పెరిగింది." మరినేని రామయ్య, ఎర్రకూరపాడు ఏరకపల్లి తాలూకా, గుంటూరు జిల్లా. (ఆం. ప్ర)

సిబిన్ ఎగ్రోకెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పో. బా. బాక్స్ 8417, బొంబాయి 400 092

★ అన్నిపైరులకు పనికివచ్చు "ఎగ్రోమిన్‌సాయిల్ అప్లికేషన్ ఫార్ములా" 10 కిలోల సంచులలోకూడా లభించును.

బ్రాంచి:
98, కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలనగరు, హైదరాబాదు - 500 037

విద్యుత్ వినియోగదారుల నమ్మకమైన మన్నికగల పవర్-కెపాసిటర్




INDUR CAPACITORS MFG. CO. ARMOOR-503224

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారిచే ఆమోదింపబడినవి.

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు పంపిణీదారులు-
మెసర్స్ జయలక్ష్మీ ట్రేడర్స్,
నం 11, జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్స్, నెల్లూరు 524001

# రాష్ట్ర నాయకత్వం

( మొదటి పేజీ తరువాయి )

ఏమో. హైదరాబాదు రాజకీయవర్గాల పూహాగానం. నాయకత్వం విషయంలో పి. వి. లో తగినంతగా లేదని, తనంతట తాను దురభిమానాన్ని వ్యక్తం చేయలేదని, ఆయన ఏ వ్యక్తి విషయంలోనైనా పట్టుబడితే అది జరిగి తీరుతుందని నమ్ముతున్నారు. తుదినిర్ణయం జరిగి, ప్రకటించబడే సమయం ఆసన్నమైనప్పుడు కూడా ఆయన పూరుకుంటి వుంటారా? నాయకత్వానికి పి. వి. అభిమానించే వ్యక్తి ఎవరూ లేరా? కాని పి. వి. విముఖతవల్లనే అంజయ్య అభ్యర్థిత్వం వెనుకబడిపోయిందని అనుకుంటున్నారు. ఈ విధంగా ఎన్ని ప్రశ్నలైనా, సందేహాలు పుట్టినప్పటికీ, సరైన సమాధానం దొరకడంలేదు.

శివశంకర్ ఎత్తుగడవల్ల చివరినిమిషంలో అంజయ్య నిర్ణయం వెనుకకుపోయిందని ఇంకొక వదంతి. అంజయ్య శివశంకర్ అభ్యర్థేనట. కాని శివశంకర్‌కు ముఖ్యమంత్రి కావాలని వుందని, అది నేరుగా చెప్పలేక, అంజయ్య అభ్యర్థిత్వం అనంగీకారమనే పరిస్థితి కల్పించి, తాను రంగంలోకి రావాలని శివశంకర్ పథకమని కొందరి అనుమానం. అందువల్లనే అంజయ్య కాకపోతే శివశంకరే నాయకుడు కాగలడని ఈ వర్గాలు అంటున్నాయి. అంటే నాయకత్వం వీరిద్దరిమధ్యనే వుందని ఈ వర్గాల అభిప్రాయం.

నాయకత్వానికి పోటీపడేవారు ఇంకా వున్నారు. వెంకటేశ్ పేరు వెలుగులోకి వచ్చింది; ఆయనకూ ఆశగలిగివుంటుంది, ఆయన ఆరాటపడుతుంటారు. రాష్ట్రానికి వస్తే రాజారాం, నాదెండ్లగారలు నాయకత్వరంగంనుండి విరమించుకున్నారంటారు. రాజారాం ఈసారి ఢిల్లీకి పోలేదు. పైగా భాస్కరరావు అంజయ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారని ఒక వార్త. జనార్దనరెడ్డి, మదన్ మోహన్ అభ్యర్థిత్వాలున్నాయి. వీరు తమకోసం ప్రయత్నించుకుంటున్నారా, లేక తమకు అనుకూలురైన నాయకునికొరకు కృషి చేస్తున్నారా అనే సందేహంవుంది. ఏమైతేనేమి నాయకుడెవరైందీ చెప్పగల స్థితిలో ఎవ్వరూలేరు. 22 తేదీ శాసనసభ సమావేశమయ్యేలోగా కొత్తనాయకుడురాడని చెప్పగలవారూలేరు. అందరికీ గంటకట్టి అదిమ్మన్నది ఇందిరమ్మ.

శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యే వరకు చెన్నారెడ్డిగారే ముఖ్యమంత్రిగాకొనసాగుతారని, మధ్యలో మార్పు వుండదని ఒక రాజావార్త. శాసనసభ సమావేశాలంటే మూడు నాలుగు రోజులకంటే ఎక్కువ వుండవు. అంటే 26 తేది పైన మార్పు వుండవచ్చునని వూహించబడుతున్నది.

అసలు నాయకుణ్ణి ఒక వ్యక్తి నిర్ణయించడమేమిటి? అందరూ కలసి ఆ అధికారాన్ని ఆమె చేతిలో పెట్టడమేమిటి? ఈ పద్ధతి అప్రజాస్వామికం, అనారోగ్యకరం, అవాంఛనీయం. గతంలో ఈ విధంగా జరిగేదికాదు, నాయకుని ఎన్నికకు పార్టీ సభ్యులకు స్వేచ్ఛ ఇవ్వబడేది. పార్టీలో నేరహస్యంగా ఓటింగ్ జరిగేది, నాయకత్వానికి మెజారిటీ వచ్చిన అభ్యర్థి పేరును ఓడిపోయిన అభ్యర్థి ప్రతిపాదించేవాడు, పార్టీ సభ్యులు ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు. ఎవరికి ఎన్నిక వర్యాయనేది వెల్లడి చేసేవారుకాదు. దీనివల్ల ఎన్నికైన వ్యక్తి పార్టీ సభ్యుల విశ్వాసాన్ని బలాన్ని పొందినవారుగా, బలంతో ఆత్మవిశ్వాసంతో ముఖ్యమంత్రిగా వ్యవహరించగలిగేవారు. అటువంటి పూర్తమ పద్ధతిని ఇప్పుడు మాత్రం ఎందుకు అనుసరించకూడదు? ఆ ప్రజాస్వామ్య సత్సాంప్రదాయానికి గాలి దోషం పట్టించడమెందుకు? వ్యక్తి కొక్కెం కొక్కెం పెడుతున్న పార్టీ సభ్యులను చూస్తే విచారం కలుగుతుంది.

చెన్నారెడ్డిగారి ముఖ్యమంత్రిత్వంలోనే శాసనసభ సమావేశాలు జరుగుతాయనుకుంటే, అవి ఎంత స్వారస్యంగా వుండబోతాయో అనిపిస్తుంది. పదహారు మంది అసమ్మతి మంత్రులు, రెండు వందల మంది పార్టీ సభ్యులు ఏమి చేస్తారు? చెన్నారెడ్డి విధానాలను, నిర్ణయాలను వ్యతిరేకిస్తారా? తలవంచుకొని బలపరుస్తారా? రాష్ట్రంలో ఏనాడూ లేని పరిస్థితి ఈనాడు ఏర్పడింది. అది ఎక్కడకు దారి తీస్తుందో చూడాలి. ★

## జనవాణి

(8వ పేజీ తరువాయి)

కావలసిన సౌకర్యాలు సాధించుకున్నారు. అవని మేము చేయుండే మారుతి మారదా?

నెల్లూరు — గాయత్రీనగర్ నివాసులు

### తిక్కన–రెడ్లు

తిక్కన తిరునాళ్ళ పీడోత్సవ సభలో బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, తిక్కనకు రెడ్లకు అవినాభావ సంబంధం వుందని, సి. ఆర్. రెడ్డి, డి. ఎస్. రెడ్డి, తిక్కవరపు రామిరెడ్డి, వై. వి. రెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి. వీరంతా తిక్కన ప్రశస్తిని వ్యాపింపచేశారని అన్నారు.

తిక్కనపై రెడ్లకు అంతటి అభిమానం వుండడం సంతోషమేగాని, అది మరొకరికి దురభిమానంగా పరిణమించకూడదు. ఆ పేరు చెప్పి తిక్కనను "రెడ్డి కవి" చెయ్యకూడదు. తిక్కన మీద ఎంతో కృషిచేసి, ఆయన సాహిత్యాన్ని పుస్తకాలు వెలువరించిన మహనీయులెందరో ఉన్నారు. కొరాడ రామకృష్ణయ్య, పింగళి లక్ష్మీకాంతం, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దూపాటి లక్ష్మీనారాయణ. ఇట్లా చెప్తూపోతే ఈ జాబితాకు అంతంవుండదు. అటువంటి ఉద్దండ పండితుల నటుంచి, యూనివర్సిటీల్లో తిక్కనపై పరిశోధనలు చేసి పి హెచ్ డి. పట్టాలు పొందినవారు ఏ యాభైమందైనా వుంటారు.

మరి వారందర్నీ విస్మరించి, వట్టి రెడ్లు మాత్రమే తిక్కనను ఆరాధించారనడం ఏమి సబబు? అసలు తిక్కన, వేమన వంటి మహాకవుల విషయంలోనైనా కులాల ప్రసక్తి లేకుండా చెయ్యకూడదా?

నెల్లూరు — కృష్ణమూర్తి ★



ఇటీవల నెల్లూరులో జరిగిన కృష్ణ... ప్రదర్శనోత్సవంలో కోడెదూడలతోపాటు బెజవాడ సుందరరామరెడ్డి, డాక్టరు కిషోరావు, ఎమ్మెల్సీ ఎం. శ్రీరామమూర్తి.

## మేము–మీరు

( 8వ పేజీ తరువాయి )


వెంకటేశ్వర స్తోత్రంలోని ప్రథమ శ్లోకం. ఆశ్లోకంతో స్వామిని మేల్కొల్పుతారన్న అభిప్రాయం, అపోహమాత్రమే.

ఆ శ్లోకానికి పాదుషాగారిచ్చిన అర్థం కూడా సమంగా లేదు. ఇక్కడ 'కుచములు' అంటే, వేదాంతపరంగా 'భక్తి వైరాగ్యములు' అని భావం; అంతేకాని ఆయన గ్రహించిన శృంగారపరమైన అర్థం కాదు. "లక్ష్మీదేవి భక్తి వైరాగ్యాలతో ఆ శ్యామలాంగుడు ముగ్ధుడై, ఆ ఆనందాతిరేకంలో ఆలోకపతి నయనాలు ప్రఫుల్లకమలాలైనాయి" అని ఈ శ్లోకానికి తాత్పర్యం చెప్పుకోవాలి. అలౌకిక శృంగార భక్తిపూరితమైన శ్లోకం ఇది. దానికి లోకసామాన్యమైన కామం ఆపాదించరాదు.

నెల్లూరు — ఎ. రామమోహన్ ★

---

## శ్రద్ధాంజలి



మా తండ్రి

## సిద్దారెడ్డి చెంచురామిరెడ్డిగారు

13-9-80 తేది శనివారం స్వర్గస్థులైరి.

ఆ కృషీవలుని పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి

## ఉత్తర క్రియలు

21-9-80 తేది ఆదివారం రాత్రి శిలాప్రతిష్ఠ

22-9-80 తేది సోమవారం రేపు

కోట గ్రామములో మా స్వగృహమున జరుగును.

ఇట్లు,

శిద్దారెడ్డి గోపాల్‌రెడ్డి

,, జనార్దనరెడ్డి

# మరొక రెండేళ్లలో ఎన్.టి.ఆర్. రిటైరవుతాడట!

మరొక రెండేళ్ళలో ఎన్.టి. రామారావు చిత్రరంగం నుంచి రిటైరౌతారట. పుకారు కాదు, ఆయన నోటితోనే చెప్పినమాట ఇది. 1982 మే 28 తేదీన రామారావు షష్టిపూర్తి చేసుకోబోతున్నారు. ఆ రోజుతో సినీజీవితానికి స్వస్తి చెప్తానని ఆయన పత్రికా విలేఖరులతో అన్నారు.

తెలుగు చిత్రసీమలో ఎన్. టి. రామారావుదొక ప్రత్యేక శకం. తెలుగు సినీ పరిశ్రమ ఆయనతోటే పుట్టకపోయినా, ఆయనతోనే పెరిగింది; ఇంత ఎత్తుకు ఎదిగింది. ఒక్క నటనేకాదు, పరిశ్రమలోని ప్రతికొణంలో, ప్రతి అణువులో ఆయన ప్రభావం గాఢంగా ముద్రితమై వుంది.

రామారావు జీవితంలో పరిశ్రమకు ఎంతటి స్థానముందో, ప్రేక్షకులకు అంతకు రెట్టింపుస్థానముంది. ఆంధ్రదేశంలో ఇందిరాగాంధీ తెలియనివారుండవచ్చుకాని, ఎన్టీరామారావు బొమ్మ చూడనివారుండరు. పాలుతాగే పసివాడినుంచి, పళ్ళూడిన ముసలి వయస్సువారివరకు ఎందరికో ఆయన ఆరాధ్యదైవం. చక్కటి సాంఘికపాత్ర అయినా, పౌరాణిక వేషమైనా, జానపదమైనా, ఆఖరికి యిప్పటి రౌడీరాముడైనా రామారావు ప్రేక్షకులను ఆకట్టుకోగలిగారు; అభిమాన సంఘాల ద్వారా వెర్రివ్యామోహాన్ని చూరగొనగలిగారు. ఏకోణంనుంచి చూసినా ఆయన మహానటుడు, గొప్పవ్యక్తి.

అంతటి గొప్ప నటుడు, పరిశ్రమ నుంచి దూరమౌతున్నారంటే, ఆయన అభిమానులకేకాదు-అన్ని తరగతుల

### సినిమా

తెలుగు ప్రేక్షకులకీ హృదయభారం కల్గడం సహజమే. అయితే, ఒకవిధంగా ఆయన ఇప్పటి పరిస్థితులలో పరిశ్రమ నుంచి విరమించుకోవడమే మేలేమో!

మన సినిమాపరిశ్రమ ఏనాడో పెడదారి తొక్కింది. దర్శకులు తనభావాలను ప్రేక్షకులకు వివరించే ధోరణి మాని, ప్రేక్షకులకు కావలసినవి అందించాలనే తపన పెంచుకున్ననాడే మన పరిశ్రమ పతనావస్థ ప్రారంభమైంది దానిఫలితమే ఇప్పటి వాన పాటలు, బూతు మాటలు, రోత చిత్రాలు. నటనను ఒక తపస్సుగా భావించి, సాధనచేసి, దానిలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన రామారావు వంటి నటుడుకూడా, ఈ దవుడదారి వ్యాపార చిత్రాలలో పడిపోవడం ఘోరం. అంతకన్నా, ఆయన పరిశ్రమనుంచి దూరం కావడమే నయం అని ఆయన కూడా అదే అన్నారు. ప్రస్తుతం నటిస్తున్న 'అల్లరి చిల్లరి చిత్రాలలో' ఇకనుంచి నటించకూడదని 'నిర్మాతల అభీష్టం కాదనలేకనే కొన్ని అనవ్య చిత్రాలలో నటించవలసి వస్తుందని' రామారావు అన్నాడట.

ఇదీ సంగతి! రామారావు పరిశ్రమ నుంచి రిటైరౌతారంటే, కొంచెం మనను కష్టం కలిగినా, ఆయన నిర్ణయం సముచితమైనదే. అయితే ఆయన పూర్తిగా చిత్రరంగాన్నే మరచిపోరాదని మేమనుకోము ముప్పయ్యేళ్ళపాటు దాన్లోనే జీవితం గడిపినవారు, ఒక్కసారి విరమించుకో

—కొరవ 10వ పేజీలో

### ప్రశ్నోత్తరావళి

పసుపులేటి చంద్రికాంత్ — నెల్లూరు

ప్ర: 'అమెరికారాముడు' చిత్రంలో నటించిన నటీనటులపేర్లు వ్రాయండి!

జ: శోభన్ బాబు (ద్విపాత్రాభినయం) రతి, లత, త్యాగరాజు వగైరా....

ప్ర: ఏచిత్రమైనా బాగుంటే, ప్రేక్షకులు ఆదరిస్తారు. మరి పౌరాణిక చిత్రాలు తీయనని ఎన్. టి. ఆర్. ప్రకటించారు, కారణం?

జ: ప్రేక్షకులు ఆదరించనే భయం మాత్రం అందు వుండదు. ఇప్పుడు పీక్కున్నగాలి ప్రధానంగా వానపాటలదీ ముష్టియుద్ధాలదీ అని ఆయనకి అది పించివుండవచ్చు

తాడేపల్లి రఘురామయ్య — జరూరు

ప్ర: రాజబాబు కొత్తసినిమాలలో ఎందుకు నటించడంలేదు?

జ: ఆయన నటిస్తాననే అంటున్నారు. నిర్మాతలే నటింపచేయడం లేదు, హీరోలే కమెడియన్ 'వేషాలు కూడా వేస్తూవుంటే రాజబాబు లాంటి నటుల మీద 'అదనపు' ఖర్చు పెడతారా నిర్మాతలు!

జె. రవీంద్రనాథ్ — నెల్లూరు

ప్ర: మన సినిమారంగంలో హీరో హీరోయిన్లు చాలా క్లోజ్ గా వుంటూ వుంటారు. ప్రొడ్యూసర్లు, దర్శకులూ తారలతో చనువుగా వుంటూవుంటారు; వాళ్ళమధ్య యేమైనా 'సంబంధాలు' వుంటాయా?

జ: హిందీవాళ్లలా, మనవాళ్ళింకా బహిరంగ వ్యవహారాలను సాగించడంలేదు 'వ్యక్తుల ప్రయివేటు బతుకు వారివారి సొంతం' అన్నారు శ్రీశ్రీ. తెలుగు తారలకు, పాఠకులకు, పత్రికలకూ 'గాసిప్' అలవాటయ్యేవరకు ఈ ద్వారాని వాయిదా వేద్దాం.

—కొరవ 10వ పేజీలో

అతుకులబొంత కథ
తప్పుల తడక స్క్రీన్ ప్లే
అరువుభావాల దర్శకత్వం — పెరసి

# కేటుగాడు

సాయిబాలా మూవీస్ పతాకం క్రింద నిర్మాణమైన 'కేటుగాడు' చిత్రానికి పాటలు తప్ప కథ, మాటలు, స్క్రీన్ ప్లే దర్శకత్వం అన్నీ దాసరి నారాయణరావే! ఈ చిత్రం కథ అతుకుల బొంత: మాటలు ఘోరం; స్క్రీన్ ప్లే తప్పులతడక తయారు చేయవలసిందే; ఇక దర్శకత్వమంటారా, పాతచిత్రాలనుంచి అరువు తెచ్చుకున్న భావాలతో రోతగా వుంది.

దాసరి రాసిన 'కేటుగాడు' చిత్రం తాలూకు కథావస్తువు పాతది. పాత ఇతివృత్తాలను సొంతం చేసుకుని, తనవిగా చేసుకుంటున్నారా ఈయన అనిపిస్తుంది. అదేవిధంగా దర్శకత్వం పరిశీలించినా కొట్టొచ్చినట్లు కన్పించేదేమంటే, అనవసరమైన అసహజమైన అర్భాటాలను చూపుతూ అడ్డదారులు తొక్కడం.

పిల్లలు తప్పుదారి పట్టడానికిగాని, గొప్పవారు కావడానికిగాని తల్లిదండ్రులు వారిని పెంచేవిధానమే కారణమనేది కేటుగాడులో ఒక కథాంశం మరొక అంశం. వేశ్య పాపిగా బ్రతకడం ఇష్టంలేక సంపారి కావాలని తాపత్రయపడడం. మూడో అంశం. అనుకోకుండా శ్రీమంతురాలైన తల్లి కేటుగాడుగా బ్రతుకుతున్న కొడుకును తనకొడుకుగాదని నిరాకరించడం; దాంతో కొడుకు గుండెల్లో కోపాగ్ని కణకణమని రగలడం.

### గిద్దలూరు గోపాలరావు

కేటుగాడు చిన్నతనంలోనే తల్లినుండి విడిపోతాడు. ఒక స్త్రీ తో రోడ్డుసైడింగా బ్రతుకుతుంటాడు. తల్లి అతన్ని వెతుక్కుంటూ వెళ్ళటంలో అనుకోకుండా శ్రీమంతురాలవుతుంది. తల్లినుంచి పారిపోయినప్పటినుంచి కేటుగాడు తల్లి విషయమే ఆలోచించడు. తల్లి కూడా కొడుకువిషయమే ఆలోచించదు. అనుకోకుండా ఇద్దరూ ఆమె ఇంట తటస్థపడతారు.

—కొరవ 11వ పేజీలో


కొత్తది నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన లీక్-సీల్ వాడని శక్తికి రుజువు.

అందరికన్న నేనే గొప్ప!




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్ లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National
సాంకేతిక నైపుణ్యం. జపాన్ కెల్పు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

# సింహపురి

[5 పేజి కొరవ]

మళ్ళీ వెనక్కి వచ్చి, గాంధీబొమ్మనుంచి మసీదువారుపేట మీదుగా వనాలుపేట దాకా విహరించండి. మళ్ళీ వెనక్కొచ్చి చిన్న బజారు మీదుగా పంతపేటదాటి, రైల్వే ఓవర్‌బ్రిడ్జుద్వారా స్టేషన్ చేరండి. అట్లా క్రమంతప్పకుండా ప్రతిరోజు ఉదయం సాయంకాలం పనిగట్టుకొని నడవండి, నెలరోజుల్లో. మీ బ్లడ్ ప్రెషర్ రాకపోతే అప్పుడడగండి!

అవిరోడ్లా, అవి ట్రాఫిక్కా? అడిగే దిక్కులేదు. ఆ రోడ్లు అందరికీ సొంతమే. టౌనున్నప్పటినుంచే. వాటి అమ్మా మొగుళ్ళయి పోయున్నాయి రోడ్లు! రోడ్లు రిక్షాల కోసమే వున్నాయి; అవి విలాసంగా, విచ్చలవిడిగా తిరగడానికే ఉన్నాయి. దానుగ వున్నప్పుడుసరే; లేనప్పుడుకూడా ఎక్కడో ఒకచోట వుండడమో, లేదా రోడ్డువారగా పోవడమో కాదు; నడిరోడ్డులో అడ్డదిడ్డి అడ్డుంటాయి; తమాషాలు చేస్తుంటాయి.

మనం ట్రాఫిక్ పోలీసును ఆడిపోసుకుంటాము. కానీ, ట్రాఫిక్ కానిస్టేబిల్‌ను ఎంతమంది లెక్కచేస్తున్నారు? స్టాప్ అని చెయ్యి చూపిస్తూనేవుంటాడు, రిక్షాంపాటికి రిక్షాలు. సైకిళ్ళపాటికి సైకిళ్ళు పోతూనే వుంటాయి. అసలు మనలో సివిక్‌సెన్స్ అన్నది వుంటేకదా, ట్రాఫిక్ పోలీసును తప్పుపట్టడానికి?

టౌనున్నది సరేసరి. నెల్లూరులో రోడ్లు వేసిందే వాటికోసం. అవి ఎక్కడైనా ఆగవచ్చు; ఎంతసేపైనా ఆగవచ్చు. అడిగేనాధుడులేడు. అడిగినా లెక్కచేసేది ఎవర్లేరు! ఆదమాయించాల్సిన పోలీసు మెత్తగా కండక్టరు దగ్గరికి పోయి, ఏ మాత్రం సిగ్గూ సంకోచం లేకుండా, అది తన విధినిర్వహణలో ఒక భాగమైనట్లు, అతిసహజంగా చేయిజాపుతున్నారయా! ఇక ఎవరిన్నా చూస్తే భయం? ఏమిచేస్తారని భయం?

ఆనన్నీ అట్లావుంచండి. టౌన్లో రోజురోజుకూ పెరిగిపోతున్న మోటర్ వర్క్‌షాపుల సంఖ్య ట్రాఫిక్‌కేకాదు, అన్నిటికీ లేనొప్పిగా తయారవుతూంది. అదేమి విపరీతమోగానీ, టౌనులో మెకానిక్ షాపులు రానురానంతవరగా పుట్టుకొస్తున్నాయి. ఏ వీధిలో చూసినా ఈ రిపేరు షాపులే! ఒక చిన్నరేకులంగడి దొరికితే చాలు, ఒక స్పానరు, ఒక స్క్రూడ్రయివర్‌తో మెకానిక్‌షాపు వెలిసిపోతూంది. ఇక వాళ్ళ రిపేర్లు గిపేర్లు, ట్రయల్ వెళ్ళడం వగైరా కార్యక్రమాలంతా రోడ్డుమీదనే! టౌనులో ఎక్కడచూసినా ఈ వర్క్‌షాపుల రద్దీ జాస్తిగావుంది. ఉదాహరణకు వి. ఆర్. కాలేజి ప్రాంతంలో చూడండి. దాదాపు పదిపదిహేను మెకానిక్ షాపులైనా వుంటాయి. స్కూటర్లు రిపేరుచేసే షాపులు ఇటీవల మరీఎక్కువైపోయాయి. వాళ్ళకు లైసెన్సు గియిసెన్సులుంటవో: ఉన్నా ఉదారంగా ఇస్తారో ఏమోగానీ, ఈ వర్క్‌షాపులవల్ల ట్రాఫిక్ అబంధరైపోతూంది!

రోడ్లు 'అధ్వానం చతుర్వ్యద్ధిం' గా ఉన్నాయి. ట్రంకురోడ్డు వగైరా ప్రధానమైనవి, కాస్త తక్కువ బెటర్గా కనబడుతున్నా మిగతారోడ్లు అన్నీ గతుకులే, గుంటమిట్టలే! ఈ రోడ్లమీద కార్లు స్కూటర్లు వగైరా వాహనాలు ఎన్నాళ్లు మనగలవు? ఎంత టిప్‌టాప్‌గావున్న వాహనమైనా నాలుగురోజులు ఈ రోడ్లమీద తిరిగితే, ఏదో ఒక రిపేరు రాకతప్పదు; వర్క్‌షాపు చేరకమానదు. రోడ్లపుణ్యమా అని వాహనాలు చెడుతున్నాయి; వాహనాల పుణ్యమా అని మెకానిక్ షాపులు పెరుగుతున్నాయి; వాటివల్ల నిరుద్యోగ సమస్య కొంతవరకైనా తీరుతూంది! కాబట్టి గతుకులరోడ్లు చల్లగా వున్నంతకాలం మెకానిక్ షాపులు వర్ధిల్లుతాయి; కొందరికైనా జీవనోపాధి దొరకడమూ ఖాయం. మనం రోడ్లను ఆడిపోసుకొంటామురాని, చూడండి వాటివల్ల ఎంత పారిశ్రామికరణ జరిగి, ఎంత మేలు కల్గుతూందో! కాబట్టి గతుకులరోడ్లు చిరకాలం వర్ధిల్లుగాక!

మెకానిక్ షాపులు పెరగడం, ఆ విధంగా కొందరికి బ్రతుకు తెరువు దొరకడం జరగకూడదన్నది మా అభిప్రాయం కాదు. కానీ అవి విచ్చలవిడిగా అరాచకంగా తయారుకాకూడదన్నదే మా ఉద్దేశం. అవి రోడ్లను, వీధుల్ని దురాక్రమించుకోకూడదని; వాటివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకూడదని; చుట్టుపక్కల నివసించేవారికి ఇబ్బందిగా వుండగూడదని మా అభిప్రాయం.

వేదాయపాళెం ప్రాంతంలో 'ఆటో నగర్' అని ప్రత్యేకంగా ఒక వర్క్‌షాపు సముదాయాన్ని నెలకొల్పాలన్న పథకం వుంది. దానికోసం కొంతస్థలం సేకరించారు, టౌన్లో ఒక పద్ధతి, ఒక అదుపు అన్నది లేకుండా పెరిగిపోతున్న మెకానిక్ షాపులన్నిట్నీ అక్కడికి తరలించాలని అనుకుంటున్నారు; అనుకొంటూనే వున్నారు. స్థలం సేకరించడం తప్ప మరేమీ జరగలేదింతదాకా! మరి ఇక ఆ 'ఆటోనగర్' ఎప్పటికొస్తుందో, అసలు వస్తుందోరాదో, దీనికి జోస్యం చెప్పించుకోవల్సిందే!

ఈలోగా టౌనులోని మెకానిక్ షాపులను అదుపులోకి తెచ్చి, పౌరులకు ఇబ్బందిలేకుండా ఎందుకు చెయ్యకూడదు? ఎక్కడబడితే అక్కడ ఈ మెకానిక్ షాపులు వేర్పడ్డాన్ని ఎందుకు నిరోధించగూడదు? వరిపీధుల్లో స్కూటర్లు, మోటార్లు, ట్రాక్టర్ల రిపేర్లు గిపేర్లు చెయ్యరాదని ఎందుకు నిషేధించకూడదు? నెల్లూరు టౌను ఒక పెద్ద కార్ఖానా అనిపించ చేస్తున్న ఈ మెకానిక్ షాపులనబడే బంకులమీద అధికారులు అదుపు పెట్టకపోతే, టౌను మరీ అసహ్యంగా, అరాచకంగా తయారవుతుంది. ఈ న్యూసెన్సును పోగొట్టడం అధికారుల కర్తవ్యం. ★



1881 నుండి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

నమ్మండి! ఏకైక రెఫ్రిజిరేటర్

లియొనార్డ్ ఉచిత కానుక

రూ. 600/- విలువ జేసే బ్లూ స్టార్ వోల్టేజి స్టెబిలైజర్ లేక 42" వైతాన్ సీలింగ్ ఫ్యాన్. స్టాక్ ఉన్నంతవరకే అవకాశం.

Leonard
keeps families happy
the world over.



- World-class compressor built to last
- Perfectly balanced refrigeration system which saves 25% in power cost
- Ingenious defrost system on 165 & 286 litres
- 5 trouble-free models—65, 90, 135, 165 & 286 litres

Leonard
Since 1881. Trusted the world over.

Another quality product from BLUE STAR

5/SB/D/1/79

Available at:

షాకిన్స్ :- ఏర్‌ఫ్రిజ్
తొప్పరగడ్డవారివీధి ఫోన్ : 2428 ఏ. ఏ. నెల్లూరు.

ఫోన్: 864

5% డిస్కౌంట్

1-9-80 నుండి
30-9-80 వరకు

మరియు 1000 రూ. వంతున 3 ప్రైజులు

డ్రా 1-10-1980

GWALIOR Show Room

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇతర మిల్లుల సూటింగులు, షర్టింగులు కలవు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A.P)